## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly **BADAR** Qadian **Telugu**

సంపుటి 4

సంచిక 22

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**30 మే 2019, 25 రమజాన్ 1440, హి.ఖ, 30 హిజ్రత్ 1398, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَنۡ یَّبۡتَغِ غَیۡرَ الۡاِسۡلَامِ دِیۡنًا فَلَنۡ یُّقۡبَلَ مِنۡہُ ۚ وَہُوَ فِی الۡاٰخِرَۃِ مِنَ الۡخٰسِرِیۡنَ ○

**ఇస్లాం తప్ప మరే ఇతర మతమును అవలంభించువాడు అంగీకృతుడు కాడు. పరలోకమున అతడు నష్టము పొందిన వారిలో నుండును.**

**(ఆలే ఇమ్రాన్: 86)**

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గంను ముందుగా చేతపట్టలేదు. వారు ఆరంభములో అతి కఠినమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 13 సంవత్సరములు ........సమయం వరకు వారు అనుభవించని కష్టం గాని, భరించని బాధలు గాని లేకుండెను. చివరికి స్వగ్రామమును వీడినను వెంబడించిరి. మరొక ప్రాంతములో తల దాచుకున్నను శత్రువులు వదిలి పెట్టలేదు. శత్రువులు ఇంతటి తెగింపుకు పాల్పడినప్పుడు పీడితులను దౌర్జన్యుల నుండి కాపాడుటకు ఈ విధముగా ఆదేశించబడెను.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

హజ్రత్ సిద్దీఖే అక్బర్ రజియల్లాహు అనుహు విషయంను కూడ మీరు అనేక సార్లు వినే ఉంటారు. ఒకసారి దైవ మార్గంలో ధన త్యాగము చేయాలని పిలుపు నిచ్చినప్పుడు ఇంట్లో ఉన్న సామాను మొత్తాన్ని తీసుకవచ్చి అప్పగించిరి. ఇంట్లో ఏమైన వస్తువులు ఉన్నాయా? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి ప్రశ్నించగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తను ఇంట్లో వదిలి వచ్చాను అని సమాధానమిచ్చిరి. మక్కా నాయకుడు, దుప్పటి కప్పు కొనువారు పేదల దుస్తువులు ధరించినాడు. ఒక రకముగా వారు దేవుని మార్గంలో అమరులైనారు. ఖడ్గంల క్రింద స్వర్గం ఉన్నదని వారి కొరకు లిఖించబడెను. కాని మన కొరకు ఇలాంటి కఠిన పరిస్థితులు లేవు. ఎందుకనగా మన కాలంలో యుద్ధం నిషేదంచబడింది. అనగా మహ్ది కాలంలో యుద్ధాలు నిషేదించబడును.

**జిహాద్ వాస్తవికత:-**

అల్లాహ్ తాలా కొన్ని కారణాల వలన కొన్ని పనులు చేపట్టును. తదుపరి కాలంలో ఆ పని అభ్యంతరమును సృష్టించుచున్నచో ఆ పనిని అడ్డుకొనును. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గంను ముందుగా చేతపట్టలేదు. వారు ఆరంభములో అతి కఠినమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 13 సంవత్సరములు ఒక బాలుడిని యువకుడిగా మార్చును. మసీహ్ నిర్ణయిత కాలంలో నుండి 10 సంవత్సరముల కాలంను తగ్గించినను సరిపోతుంది. మొత్తానికి అంత పెద్ద సమయం వరకు వారు అనుభవించని కష్టం గాని, భరించని బాధలు గాని లేకుండెను. చివరికి స్వగ్రామమును వీడినను వెంబడించిరి. మరొక ప్రాంతములో తల దాచుకున్నను శత్రువులు వదిలి పెట్టలేదు. శత్రువులు ఇంతటి తెగింపుకు పాల్పడినప్పుడు పీడితులను దౌర్జన్యుల నుండి కాపాడుటకు ఈ విధముగా ఆదేశించబడెను. اُذِنَ لِلَّذِیۡنَ یُقٰتَلُوۡنَ بِاَنَّہُمۡ ظُلِمُوۡا ؕ وَاِنَّ اللّٰہَ عَلٰی نَصۡرِہِمۡ لَقَدِیۡرُۨ ﴿۴۰﴾ الَّذِیۡنَ اُخۡرِجُوۡا مِنۡ دِیَارِہِمۡ بِغَیۡرِ حَقٍّ اِلَّاۤ اَنۡ یَّقُوۡلُوۡا رَبُّنَا اللّٰہُ ؕ (అల్‌హజ్: 40-41)ఎవరిపై దౌర్జన్యంగా ఖడ్గంలు ఎత్తినారో, అన్యాయముగా గృహాల నుండి వెల్లగొట్ట బడ్డారో వారు కేవలం మా ప్రభువు అల్లాహ్ మాత్రమే అని ప్రకటించు కున్నారు. ఈ కారణం చేతనే వారికి యుద్ధం చేయుటకు అనుమతి నివ్వబడింది. అలా కానిచో ఆং హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏనాడు ఖడ్గం చేత పట్టేవారు కాదు. హాం నేటి కాలంలో నాకు వ్యతిరేకముగా కలంతో దాడి చేయడం జరిగింది. కలంతో మమ్ములను బాధపెట్టినారు. చాలా కౄరంగా హింసించారు, అందుకే వారిని ఎదురించుటకు కూడ కలంను ఆయుధముగా ఉపయోగించమని ఆదేశించడమైనది.

**జమాఅత్ సభ్యులకు ఉపదేశము:-**

ఎవరు ఎంత ఎక్కువగా సామీప్యంను పొందుతారే వారే అధికముగా ప్రశ్నించ బడుదురని నేను పదే పదే మీకు తెలినాను. బైఅత్ చేసిన వారే అధికముగా ప్రశ్నించబడుదురు. దూరముగా ఉన్నవారు ప్రశ్నించబడరు. ఒకవేళ మీలో వారిలో విశ్వాస రీత్య ప్రగతి లేనిచో మీకు వారికి ఉన్న వ్యత్యాసమేమిటి?. మీపై కొన్ని వేల మంది దృష్టి గలదు. ప్రభుత్వ గూడచారుల వలే వారు మీ నడవడికను, ఆచరణలను పరిశీలిస్తున్నారు. వారు సత్యవంతులు. మసీహ్ అనుచరులు సహబాలను పోలినవారు అనబడినచో వారు అందుకు అర్హులుగా ఉన్నారా?. ఒకవేళ మీరు అందుకు అర్హులుగా లేనిచో మీరు తప్పకుండా పట్టుబడుదురు. వాస్తవానికి ఇది ఆరంభస్థితియే అయినను మరణంను గూర్చి ఎవరు చెప్పగలరు. మరణం అనేది ప్రతి ఒక్కరిని ఆవహించును, ఇది సత్యం. మరణం వెంటాడడం నిజమైనచో మరి మీరెందుకు ఏమరుపాటుగా ఉన్నారు. నాతో సాన్నిహిత్యంను ఏర్పర్చుకొని వ్యక్తి పరిస్థితి మరొక విధముగా ఉండును. కాని మీరు నా వద్దకు వచ్చి, నా వాగ్దానాలను బలపర్చి, నన్ను మసీహ్‌గా స్వీకరించినచో మిన్ వజ్‌హిన్ మీరు సహాబ కరాం రజియల్లాహు అనుహుంను పోలినవారని వాగ్దానం చేసిన వారగుదురు. అలాంటప్పుడు సహబాలు ఎక్కడైన సత్యమును పవిత్రతను ఆచరించుటలో వెనుకడుగు వేశారా?. వారిలో కొంచమైన నిర్లక్ష్యం ఉండేదా?. వారు మనోవాంచలను అనుసరించేవారా?, వారు తమ భావోద్వేగములను అదుపులో పెట్టుకోలేక పోయారా?. వారు న్యాయబద్ధులు కారా?. వారిలో ఎంతో వినమ్రత ఉండేది. కావున అల్లాహ్ తాలా మీకు కూడ అలాంటి లక్షణాలను అనుగ్రహించాలని దుఆ చేయండి.

**125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**అపార దయామయుడు అడుగనదే ఇచ్చువాడు, పరమకారుణ్య మూర్తి అల్లాహ్ పేర.**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తఆలా బినస్రిహిల్ అజీజ్ దివిః 12-2-2016 నాటి జుమా ప్రసంగంలో జమాఅత్ అభివృద్ధి కొరకు, మరియు వ్యతిరేకుల దుష్టత్వము, దౌర్జన్యముల నుండి జమాఅత్ సభ్యులందరు రక్షించబడుటకు మరల జమాఅత్ సభ్యులకు దుఃఆల వైపు, ఆధ్యాత్మిక కార్యక్రమాల వైపు శ్రద్ధ చూపించుచు ఈ విధముగా పేర్కొనిరిః " కొన్ని సం॥ల క్రితం జమాఅత్ సభ్యులకు ఉపవాసములు ఉండవలెనని నేను కూడ చెప్పితిని.... దీనిని ఆచరించువారు జమాఅత్‌లో ఇప్పటికి కొందరున్నారు. కనీసం మనమిప్పుడు 40 ఉపవాసములు-వారానికొకటి చొప్పున అనగా ప్రత్యేకముగా 40 వారాల వరకు ఉపవాసము లుండవలెను. దుఆలు చేయుము, నఫిల్ నమాజులు చదువుము, దానములు చేయుము, ఎందుకుగా జమాఅత్‌లలో కొనసాగుచున్న స్థితులను బట్టి కొన్ని చోట్ల చాలా కఠినత్వము వచ్చుచున్నది. ఏవిధముగా పిల్లవాడు రోధించినప్పుడు తల్లి ఛాతిలో పాలు వచ్చినట్లే మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినప్పుడు ఆకాశము నుండి మన పోషకుని సహాయము అవతరించును. ఇన్షాఅల్లాహ్. మన మార్గములో గల అవరోధములు, కష్టములు దూరమగును. గతములో కూడ దూరమైనవి,

**1, ప్రతి వారం ఒక నఫిలి ఉపవాస వ్రతాన్ని పాటించిలి. దీని కొరకు స్థానికముగా వారములో ఏదైన ఒక రోజును గ్రామస్థులు లేదా పట్టణస్థులు నిర్ణయించుకోవాలి.**

**2, ప్రతి రోజు రెండు రకాతుల నఫిలి నమాజ్‌ను సలుపవలెయును. ఈ నఫిలి నమాజ్‌ను నమాజే జొహర్ తరువాత, లేదా నమాజే ఇషా తరువాత నుండి నమాజ్ ఫజర్ వరకు ఈ నమాజ్‌ను సలుపవచ్చును.**

3, **బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దిన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్అమ్‌త అలైహిం, ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్థింతుము. మమ్ము సత్పధమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పధమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

4, **రబ్బనా అఫ్‌రిఘ్ అలైనా సబ్‌రన్ వ సబ్బిత్ అక్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ధ రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**5, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**6, అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుఋవుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**7, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**8, సుబ్‌హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**9, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**10, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని, వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**11, రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**12, యా రబ్బి ఫస్‌మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జుజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

హుజూరు గారి ఆదేశము మెరకు తెలుగు బదర్ అరబ్బి ఉచ్చరణ తెలియని వారి కొరకు తెలుగు ఉచ్చరణలో అరబ్బిపదములను, వాటి అనువాదమును ప్రచురించుచున్నది. కావున అహ్మదీయులందరు ఈ సదావకాశమును వినియోగించుకొనుచు, హుజూరు గారి ఆదేశము ప్రకారము ప్రతేక శ్రద్ధతో అసంఖ్యాకముగా ఈ దు:ఆలను పఠించుచు అహ్మదియ్యత్ అభివృద్ధిలో భాగస్వాములు కాగలరని కోరుకొనుచున్నాము................

# జుమా ప్రసంగము

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో స్థిరపడిన తరువాత అక్కడ చాలా స్మశానము లుండుటను గమనించిరి. వాటిలో బఖీవుల్ ఘర్కద్ అనే స్మశాన వాటిక అన్నిటి కంటే పురాతనమైనది, ఇది ఎక్కువ ఖ్యాతి గడించినది. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని ముస్లిముల సమాధి స్థలముగా ఎన్నుకొనిన అనంతరం దానికి నాటి నుండి నేటి వరకు ఒక ప్రత్యేక, విశిష్ట గౌరవము లభించినది. ఆ గౌరవము చిరస్థాయిగా నిలిచిపోవును.

అధికంగా వృక్షములు యున్న చోటును అరబ్బిలో బఖీ అంటారు. మదీనా తయ్యిబహ్‌లో ఈ స్థలమును బఖీవుల్ ఘర్కద్ అని పిలుచుకునే వారు. ఎందుకనగా అక్కడ ఘర్కద్ వృక్షములు అధికముగా యుండేవి. ఇంకా అక్కడ ఇతర ఎడారి చెట్లు కూడ అధిక సంఖ్యలో యుండేవి. దీనినే జన్నతుల్ బఖీ అని పిలుచుకునే వారు. అరబి బాషలో జన్నత్ అనగా తోట లేదా సెలయేరు సీమ అని అర్థం. అందుకే అనువాదులలో అనేకులు దీనిని జన్నతుల్ బఖీగా పేర్కొన్నారు.

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్ (రజి) మృతి చెందిన తరువాత వారి పార్థివ దేహాన్ని ముద్దాడిరి. హ్రజత్ ఉస్మాన్ చెంపలపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నీరు పడుచుండగా నేను చూచితిని. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమారులు ఇబ్రాహీమ్ మృతి చెందినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. الحق بسلفنا الصالح عثمان ابن مظعون అనగా గతించిన ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్‌ను వెళ్లిభేటి అగుము.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ వహబ్ బిన్ సాద్ బిన్ అబీ సరహ్(రజి). హ్రజత్ వహబ్ గారి తండ్రి పేరు సాద్. వీరు బనూ ఆమిర్ బిన్ లూయి తెగకు చెందినవారు. వీరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సాద్ బిన్ అబి సరహ్ గాని సోదరుడు. వీరి తల్లి గారి పేరు ముహాన బిన్తే జాబిర్. వీరి తల్లి గారు అష్‌హరి తెగకు చెందినవారు.

సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 26 ఏప్రిల్ 2019 ( 26 షహాదత్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత ఖుత్బాలో నేను హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్ గురించి ప్రస్తావించుచు వారు జన్నతుల్ బఖీలో సమాధి అయిన మొదటి వ్యక్తి అని ప్రస్తావించితిని. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 591, ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

జన్నతుల్ బఖీ శంకుస్థాపన, ఆరంభము గురించి కొంత సమాచారము లభించినది, అది ఇట్లు గలదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో స్థిరపడిన తరువాత అక్కడ చాలా స్మశానము లుండుటను గమనించిరి. యూదులకు ఒక స్వంత స్మశానముండెను. అరబ్బులకు చెందిన వివిధ తెగలకు కూడ వేరు వేరు స్మశాన వాటికలుండెను. మదీనా తయ్యిబహ్ అప్పుడు విభిన్న ప్రాంతములలో వ్యాపించియుండెను. కావున ప్రతి తెగవారు తమ తమ ప్రాంతములోనే తమ మృతులను సమాధి చేసేవారు. ఖబాకు ప్రత్యేకముగా ఒక స్మశానవాటిక యుండెను. ఇది చాలా ప్రసిద్ధి చెందియుండెను. ఇంకా అక్కడ చిన్న చిన్న అనేక స్మశాన వాటికలుండెవి. బనూ జఫర్ వారికి ఒక స్మశానవాటిక యుండెను. బనూసల్మా వారికి కూడ విడిగా ఒక స్మశాన వాటిక యుండేది. ఇతర స్మశాన వాటికలలలో బనూ సా'దహ్ స్మశాన వాటిక యుండెను. అది తర్వాత సౌఖున్నబీ (నబీ బాజార్)గా పరివర్తనం చెందెను. మస్‌జిద్ నబ్వీ నిర్మించిన చోట ఖర్జూర వృక్షముల మధ్య అన్యారాధకుల కొన్ని సమాధులుండేవి. ఈ స్మశానవాటికలన్నిటిలో బఖీవుల్ ఘర్కద్ అనే స్మశాన వాటిక అన్నిటి కంటే పురాతనమైనది, ఇది ఎక్కువ ఖ్యాతి గడించినది. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దీనిని ముస్లిముల సమాధి స్థలముగా ఎన్నుకొనిన అనంతరం దానికి నాటి నుండి నేటి వరకు ఒక ప్రత్యేక, విశిష్ట గౌరవము లభించినది. ఆ గౌరవము చిరస్థాయిగా నిలిచిపోవును.

హ్రజత్ ఉబైదుల్లాహ్ బిన్ అబీ రాఫిఅ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ముస్లిములు మాత్రమే సమాధి చేయబడుటకు ఒక స్థలమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్వేషించుచుండిరి. ఇందుకై ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేక స్థలములను పరిశీలించిరి. కాని బఖీవుల్ ఘర్కద్‌నకు మాత్రమే అదృష్టం లభించినది. ఈ స్థలమును ఎన్నుకోవాలని నాకు ఆదేశమందినదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ఆ కాలంలో ఆ స్మశాన వాటికను బఖీఉల్ ఖబ్‌ఖబఅ అని పిలుచేవారు. అందులో అనేక ఘర్కద్ వృక్షములు, దట్టమైన చెట్లు ఉండేవి. ఈగలు, దోమలు అక్కడ ఎంత అధికముగా ఉండేవనగా అవి ఒక్కసారిగా ఆకాశంలోకి ఎగిరినచో పొగతో కమ్ముకున్న మబ్బులను తలపించేది.

ముందుగా చెప్పబడినట్లుగా అక్కడ అందరికంటే ముందు హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్(రజి) సమాధి చేయబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాధి తల భాగమున గుర్తింపుగా ఒక రాయిని నాటి, వీరు మనకు మార్గదర్శకులని అనిరి. వారి తర్వాత ఎవరు మృతి చెందినా వారిని ఎక్కడ సమాధి చేయాలని ప్రజలు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విన్నవించుకోగా, మన మార్గదర్శకులు ఉస్మాన్ బిన్ మజ్‌ఊన్(రజి) సమీపములో అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చే వారు. అధికంగా వృక్షములు యున్న చోటును అరబ్బిలో బఖీ అంటారు. మదీనా తయ్యిబహ్‌లో ఈ స్థలమును బఖీవుల్ ఘర్కద్ అని పిలుచుకునే వారు. ఎందుకనగా అక్కడ ఘర్కద్ వృక్షములు అధికముగా యుండేవి. ఇంకా అక్కడ ఇతర ఎడారి చెట్లు కూడ అధిక సంఖ్యలో యుండేవి. దీనినే జన్నతుల్ బఖీ అని పిలుచుకునే వారు. అరబి బాషలో జన్నత్ అనగా తోట లేదా సెలయేరు సీమ అని అర్థం. అందుకే అనువాదులలో అనేకులు దీనిని జన్నతుల్ బఖీగా పేర్కొన్నారు. అబ్దుల్

హమీద్ ఖాద్రి పై వివరణను లిఖించారు. అంతేగాకుండా అరబ్ ప్రజలు తమ స్మశాన వాటికలను స్వర్గసీమ అని పిలుచుకునే వారు అనే విషయాన్ని ఎవరు మరువకూడదు. దీనికి మఖాబిరుల్ బఖీ అని మరోక పేరు కూడ గలదు. అరబ్ గ్రామీణ ప్రజలలో ఈ పేరు చాలా ప్రసిద్ది చెందినది. (జుస్తజూయే మదీనా అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 598, ప్రచురణ ఓరియంటల్ పబ్లికేషన్ లాహోర్ పాకిస్తాన్ 2007)

ఎడారి ప్రాంతములో, గ్రామాలలో ఉండేవారిలో వీరు చాలా ప్రాముఖ్యతను కల్గి యుండిరి. హజ్రత్ సాలిమ్ బిన్ అబ్దుల్లాహ్ తమ తండ్రి చే ఇట్లు తెలిపిరి. ఎవరైనా మృతి చెందినప్పుడు ఇంతకు ముందు మృతి చెందిన వారి చెంతన వీరిని సమాధి చేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించేవారు. ఉస్మాన్ బిన్ మజ్వూన్ నా సమాజములో చాలా మంచి మార్గదర్శులు. (అల్ ముఅజమ్ అల్ కబీర్ లిత్త్రిబ్రాని సంపుటి 12, పుట 228, హదీస్ 13160, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్రూత్ 2002)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లు తెలిపిరి. ఉస్మాన్ మృతి చెందినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పార్థివదేహం వద్దకు వచ్చిరి. మూడు సార్లు వారు వారిపై వంగి, తల లేపి, గట్టిగా ఇట్లనిరి. ఓ అబూ సాయిబ్! అల్లాహ్ నిన్ను క్షమించుగాక! ప్రపంచములోని ఏ వస్తువుతో మలినము కాకుండానే నీవు ప్రపంచాన్ని వీడి వెళ్లిపోతివి.

హజ్రత్ ఆయిషా రజి. ఇట్లు తెలిపిరి. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ పార్థివ దేహాన్ని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముద్దాడిరి. అప్పుడు వారు కన్నీరు కార్చుచుండిరి. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రోదించుచుండిరి. వారి రెండు కన్నుల వెంట కన్నీరు కారుచుండెను. హజ్రత్ ఆయిషా రజి. ఇట్లు తెలిపిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ (రజ) మృతి చెందిన తరువాత వారి పార్థివ దేహాన్ని ముద్దాడిరి. హజ్రత్ ఉస్మాన్ చెంపలపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నీరు పడుచుండగా నేను చూచితిని. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమారులు ఇబ్రాహీమ్ మృతి చెందినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. الحق بسلفنا الصالح عثمان ابن مظعون అనగా గతించిన ఉస్మాన్ బిన్ మజ్వూన్‌ను వెళ్లిభేటి అగుము. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 303, ఉస్మాన్ బిన్ మజ్వూన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ఇట్లు తెలిపిరి. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ జనాజ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చదివించిరి. వారి కొరకు నాలుగు తక్బీర్లు పలికిరి. (సునన్ ఇబ్నే మాజ, కితాబుల్ జనాయిజ్, బాబ్ మా జాఅ ఫి తక్బీర్ అలల్ జనాజతు అర్బఅన్ హదీస్ 1502)

కొందరు కొన్ని సందర్భాలలో మూడు కన్న ఎక్కువగా తక్బీర్లు ఉండవని వాదిస్తుంటారు. నాలుగు తక్బీర్లు కూడ గలవు. ముత్తలిబ్ ఇట్లు తెలిపిరి. ఉస్మాన్ బిన్ మజ్వూన్ మృతి చెందినప్పుడు వారి జనాజ తీసుకొని వెళ్లి, వారిని సమాధి చేసిరి. అప్పుడొక రాయి తీసుకొని రావాలని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తికి సూచించిరి. అది పెద్ద రాయి అయినందున అతడు ఆ రాయిని లేపలేక పోయెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని వద్దకు వెళ్లి తమ రెండు చేతుల పై గల చొక్కాను పైకి మలుచుకొనిరి. చొక్కా యొక్క చేతులను పైకి మలుచుకొనిరి. ముత్తలిబ్ మరల ఇట్లనిరి. ఎవరైతే ఈ కథనమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారము చేసుకొని ఉల్లేఖించినారో వారు ఇట్లనిరి. ఇప్పటికి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రెండు భుజాల మధ్య ఉన్నటువంటి తెల్లదనంను నా కన్నుల ముందు కదలాడడంను చూస్తున్నాను. ఇప్పటికి కూడ నాకు ఆ ఘటన చాలా బాగా గుర్తుండిపోయినది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజాలు ఎంతో అందముగా ఉండేవి. వాటి తెల్లదనం కూడ నాకు ఇప్పటికి కన్నుల ముందు కదలాడుచున్నది. హుజూర్ (స) తమ చొక్కాను పైకి మలచిరి. అనంతరం ఆ రాయిని వారు ఎత్తుకొని దానిని హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ తల వద్ద గుర్తుగా పెట్టి ఇట్లనిరి. ఈ చిహ్నము ద్వారా నా సోదరుని సమాధిని గుర్తించగలను. నా కుటుంబములో ఎవరైనా మృతి చెందినచో వారిని ఇతని సమీపములో సమాధి చేయుదును. (సునన్ అబీ దావూద్, కితాబుల్ జనాయిజ్ బాబ్ ఫి జమఅల్ మౌతి ఫి ఖబర్ వల్ ఖబర్ యఅలమ్, హదీస్ 3206)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ మృతి గురించి తెలిపిన విషయములలోని కొన్నిటిని నేను ప్రస్తావింతును. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) హిజ్రి 2వ సం॥లో సంఘటనను వివరిస్తూ ఇలా తెల్పిరి. “ ఆ సంవత్సరం చివరలోనే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల కొరకు మదీనాలో ఒక ఖబ్రస్తాన్ (స్మశానవాటిక)ను కేటాయించిరి. దానిని జన్నతుల్ బఖీ అందురు. అనంతరం అనుచరులు దాదాపు ఆ ఖబ్రస్తాన్‌లోనే సమాధి చేయబడేవారు. అందరికంటే ముందు ఉస్మాన్ బిన్ మజ్వూన్ (రజి) ఈ ఖబ్రస్తాన్‌లో సమాధి చేయబడిరి. ఉస్మాన్ ఆరంభ ముస్లిములలో ఒకరు. చాలా ఆరాధకులు, సన్యాస స్వభావికులు. ఇస్లాంలో చేరిన తర్వాత ఒక సారి వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హుజూర్ నేను పూర్తిగా ప్రపంచమును వీడి, భార్యా పిల్లలతో దూరముగా ఉండి, దైవారాధన కొరకు నా జీవితమును కేటాయించాలని భావిస్తున్నట్లుగా విన్నవించిరి. కాని అందుకు హుజూర్(స) అనుమతించ లేదు.” ఈ విసయం కూడ గత జుమా ప్రసంగంలో తెలుపడం జరిగింది. మొత్తానికి మరల హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా వ్రాసిరి. “ ఏది ఏమైనప్పటికి ఉస్మాన్ బిన్ మజ్వూన్ మృతితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు చాలా దుఃఖము కలిగెను. హదీసుల ప్రకారము వారి మృతి చెందిన తర్వాత హుజూర్ (స) వారి నుదుటను ముద్దాడిరి. అప్పుడు హుజూర్ (స) కన్నులు కన్నీరు కార్చుచుండెను. వారిని సమాధి చేసిన తర్వాత వారి గుర్తుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రాయిని వారి సమాధి వద్ద నాటిరి. అనంతరం హుజూర్ (స) అప్పుడప్పుడు జన్నతుల్ బఖీని సందర్శించి వారి(రజి) కొరకు దుఆ చేసేవారు. మదీనాలో మృతి చెందిన మొదటి వలసదారుడు ఉస్మానే. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 462-463)

ఉస్మాన్ బిన్ మజ్వూన్ మృతిపై వారి సతీమణి ఒక శోక పద్యము వ్రాసిరి.

يَا عَيْنُ جُوْدِىْ بِدَمْعٍ غَيْرِ مَمْنُوْنِ
عَلٰى رَزِيَّةِ عُثْمَانَ بْنِ مَظْعُوْنِ
عَلَى امْرِىءٍ بَاتَ فِىْ رِضْوَانِ خَالِقِهٖ
طُوْبٰى لَهُ مِنْ فَقِيْدِ الشَّخْصِ مَدْفُوْنِ
طَابَ الْبَقِيْعُ لَهٗ سُكْنٰى وَ غَرْقَدُهٗ
وَأَشْرَقَتْ اَرْضُهٗ مِنْ بَعْدِ نَعْيَيْنِ
وَأَوْرَثَ الْقَلْبَ حُزْنًا لَا انْقِطَاعَ لَهٗ
حَتَّى الْمَمَات فَمَا تَرْقٰى لَهٗ شُوْنِىْ

(ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 591, ఉస్మాన్ బిన్ మజ్వూన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

దాని అనువాదమిట్లు గలదు. ఓ కన్ను! తన సృష్టికర్త ప్రీతిని పొందుటకు తన రాత్రులను గడిపే వ్యక్తికి సంతాపముపై అనగా ఉస్మాన్

మృతి పట్ల నీవు నిరాటంకంగా కన్నీరు కార్చుము. ఒక నిరుపమాణ వ్యక్తి సమాధి చేయబడినందున ఆ ఖబ్రస్తాన్‌కు శుభవార్త! బఖీ, ఘర్కద్ తన నివాసి వలన ఇప్పుడు పవిత్రమైనది. వారు సమాధి చేయబడినందున ఆ భూమి ఇప్పుడు ప్రకాశించుచున్నది. వారి మృతి వలన నా హృదయము ఎంతగా గాయపడినదనగా తుది శ్వాస వరకు అది మానదు, నా ఈ పరిస్థితి మారేటట్లు లేదు. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 495) వారి శ్రీమతి వారి మనోభావాలను ఈ విధముగా వ్యక్తపర్చినది.

అన్సారి మహిళలో ఒక మహిళ అయినటువంటి హజ్రత్ ఉమ్మే అలా ఇస్లాంను స్వీకరించిరి. వారు ఇట్లనిరి. వలస దారులను అన్సారుల గృహాలలో నివాసం ఉండుటకు చీటీలు వేయగా హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) బస చేయుటకు మా గృహము పేరున వచ్చినది. అందు వలన హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) మా గృహములోనే బస చేసిరి. మరల హజ్రత్ ఉమ్మే అలా ఇట్లనిరి. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) మా గృహములో బస చేయుచున్న రోజులలో వారు అనారోగ్యమునకు గురి కాగా, మేము వారికి సపరి చర్యలు చేశాము. కాని వారు మృతి చెందిన తరువాత వారు దరించిన దుస్తువులనే వారి కఫన్‌గా మలిచితిమి. అప్పటికి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మా ద్దకు వచ్చిరి. అప్పుడు నేను అనగా హజ్రత్ ఉమ్మే అలా ఇట్లనిరి. ఓ అబూ సాయిబ్! నిన్ను అల్లాహ్ కరుణించుగాక! అల్లాహ్ తప్పకుండా నీకు గౌరవము ప్రసాదించును . అల్లాహ్ తప్పకుండా మీకు గౌరవమును ప్రసాదించినాడు అని నేను సాక్ష్యమిస్తున్నాను అని ఈ పదాలను వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుట మరల ఉచ్చరించిరి. ఈ పదాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విన్న తరువాత వారితో నిజముగా నీవు సాక్ష్యమిస్తున్నావా? అని ప్రశ్నించగా హజ్రత్ ఉమ్మే అలా ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయముగా నాకు వాస్తవము తెలియదు. ఇవి కేవలం నా ఉద్వేక భరిత భావనలు మాత్రమే అని సమాధానమిచ్చిరి. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వాస్తవానికి ఉస్మాన్ మృతి చెందెను. నేను వారి కొరకు మేలునే ఆశించుచున్నాను. అల్లాహ్‌తాలా వారికి గౌరవంను ప్రసాదించునని నేను కూడ ఆశిస్తున్నాను. కాని ఉస్మాన్‌తో ఏ లాంటి వ్యవహారం వ్యవహరించ బడునో ఆ విషయం అల్లాహ్ ప్రమాణముగా నాకు తెలియదు అని తెల్పిరి. హాం తన్సకుండా దుఆ చేయుదును. వాస్తవానికి నేను అల్లాహ్ సందేశహరుడినే అయినప్పటికి వారికి గౌరవం దక్కినదని నేను ఖచ్చితముగా చెప్పలేను. అల్లాహ్ తఆలా వారిని గౌరవించుననే ఆశించుచున్నాను. కాని అల్లాహ్ ప్రమాణముగా వారింకా ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! ఉస్మాన్‌తో ఎలా వ్యవహరించబడునో నాకు కూడ తెలియదు. దుఆ తప్పక చేయుచున్నాను. నేను అల్లాహ్ ప్రవక్త అయినను అల్లాహ్ వారికి తప్పక గౌరవము ప్రసాదించెనని నేను చెప్పలేను. హుజూర్ (స) గారి ఈ మాటలు విన్న తరువాత హజ్రత్ ఉమ్మే అలా ఇట్లనిరి. దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. ఇకపై నేను ఎవ్వరిని గూర్చి ఇలాంటి ప్రకటనలు చేయను. అనగా వారు తప్పకుండా క్షమించబడ్డారు అనే పదాలను ఇకపై నేను ఉచ్చరించను అని తెల్పినారు. ఈ విషయము నన్ను చాలా బాధపెట్టినది. మరల ఇట్లనిరి. ఆ బాధతోనే నేను నిద్రకు ఉపక్రమించాను. మనోభావాలు గలవు. ఒక ప్రత్యేక అనుబంధము ఉండేది. మొత్తానికి మరల వారిట్లనిరి. నేను రాత్రి నిద్రకు ఉపక్రమించగానే నా స్వప్నంలో హజ్రత్ ఉస్మాన్ (రజి) గారి ఒక చెలిమ ప్రవహించడంను నేను చూశాను. అది నీటి చెలిమ. అది ఉస్మాన్ (రజి) చెలిమ అని, అది ప్రవహిస్తున్నదని స్వప్నంలో చూపించడం జరిగింది. ఈ స్వప్నంను చూసిన తరువాత నేను మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని వారి(స)కు రాత్రి వేళ చూసిన స్వప్నంను గూర్చి వివరించినాను. అప్పుడు హుజూర్ (స) ఈ చెలిమ హజ్రత్ ఉస్మాన్ (రజి) కర్మల ఫలితము అని తెల్పిరి. (సహి బుఖారి, కితాబు ష్షహాదత్ బాబ్ అల్ కుర్రత్ ఫిల్ ముష్కిలాత్ హదీస్ 2687)

ప్రవహించుచున్న చెలిమను చూపించి వారు స్వర్గంలో ఉన్నారని అల్లాహ్ తాలా వారికి తెలుపడం జరిగింది. పైగా వారి కర్మల ఫలితము చెలిమగా మారి ప్రవహించుచున్నదని కూడ తెలుపడం జరిగింది. కావున ఇలా అంత ఖచ్చితముగా అల్లాహ్ తాలా క్షమించునని సాక్ష్యమివ్వకూడదని తెల్పునట్టి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంస్కరణ పద్ధతి ఇది. కాని స్వప్నములో హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ సత్కర్మలు ఒక చెలిమ రూపంలో హజ్రత్ ఉమ్మే అలాకు చూపబడినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విషయమును ధృవీకరించిరి. వాస్తవానికి ఈ బద్రి అనుచరులపై అల్లాహ్ తఆలా తన ప్రీతిని వ్యక్తపర్చిన విషయము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ముందు నుండే తెలిసి యుండెను. స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి చేసిన దుఆలు, వారి గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తపరచిన తమ భావాల ద్వారా అల్లాహ్ తఆలా హుజూర్ (స) దుఆలను వారి పట్ల ఆమోదించునని, అల్లాహ్ తఆలా సామీప్యము పొందువారిలో వీరు ఉండెదరనే విషయము వ్యక్తమవుచున్నది. అయినను మీరు ఒకరి గురించి ఇలా సాక్ష్యమివ్వకూడదని హుజూర్ (స) సూచించిరి.

ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌లో ఈ విషయమిట్లు ప్రస్తావించబడినది. ఖారిజ బిన్ జైద్ తమ తల్లి ద్వారా ఇలా ఉల్లేఖించిరి. వారిట్లు తెలిపిరి. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ మృతి చెందినప్పుడు ఖారిజ బిన్ జైద్ తల్లి ఇట్లనిరి. ఓ అబూ సాయిబ్! నీవు పవిత్రుడవు. నీ మంచి రోజులు చాలా మంచిగుండెను. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సాక్ష్యపు పదాలను విని ఆమె ఎవరు? అని ప్రశ్నించిరి. అందుకు తమను పరిచయం చేసుకొనిరి. ఈ విషయము నీకు ఎలా తెలిసినది? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ప్రశ్నించిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ కర్మలు, ఆరాధనలను చూచి అల్లాహ్ తఆలా తప్పక వారిని క్షమించునని నేను భావించితిని అని సమాధానమిచ్చితిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మేము కూడ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్‌లో మంచితనం కాకుండా మరేమి చూడలేదని తెల్పుచూ వెంటనే ఇట్లనిరి. నేను అల్లాహ్ ప్రవక్తను అయినా కూడ నాతో ఏమి జరుగునో నాకు తెలియదు. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 872, హదీస్ ఉమ్ముల్ అలా అన్సారి హదీస్ సంఖ్య 28006, ఆలిముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మించిన ఆరాధాకులెవరు లేరు. వారు దైవ ప్రియులు. కాని అల్లాహ్ స్వయంభువుడైనందున అతని పట్ల భక్తి, భయము ఎంతగా వుండెననగా నాతో ఎలా వ్యవహరించబడునో నాకు కూడ తెలియదని తమ గురించి వారు స్పష్టం చేసిరి. అలాంటప్పుడు మనమెంత భయపడవలసిన, మనమెంత చింతించవలసిన అవసరమున్నదో గమనించగలరు. అందుకే సత్కార్యములు చేయవలెను. దేవున్ని ఆరాధించుట వైపు ప్రత్యేక శ్రద్ధను చూపుగలరు. ఆ తరువాత ఏ మాత్రం ఆలోచనలు చేయకుండా వినమ్రతలో ముందుకు సాగుము. అల్లాహ్ తఆలా కరుణ, అతని శుభమును సదా యాచించుచుండుము. ఫలితముగా అతడు తన అనుగ్రహము, కరుణతో మనలను క్షమించుగాకా! (ఆమీన్).

మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన మరొక కథనము ఇలా గలదు. హజ్రత్ ఉమ్మే అలా ఇట్లనిరి. మా గృహములో ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) అనారోగ్యమునకు గురి అయినారు. మేము వారికి వైద్యం

చేయించాము. కాని వారు చివరికి మృతి చెందినారు. మేము వారిని వారి దుస్తువులలోనే వారిని చుట్టినాము. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూచుటకు వచ్చిరి. ఆ సమయంలో నేను బావోద్వేగమునకు గురి అయ్యి ఓ అబూ సాయిబ్! అల్లాహ్ నిన్ను కరుణించును గాకా! అల్లాహ్ తాలా మిమ్ము గౌరవించును అని నేను మీ పట్ల సాక్ష్యమిస్తున్నాను, అల్లాహ్ తాలా మీకు చాలా గౌరవంను ప్రసాదించినాడు అని పలికితిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అల్లాహ్ తాలా గౌరవించునని నీకు ఎలా తెలుసు? అని నన్ను ప్రశ్నించిరి. అందుకు నేను మా తల్లితండ్రులు మీపై అంకితమగుదురు గాకా! నాకు ఆ విషయం ఖచ్చితముగా తెలియదు అని సమాధానమిచ్చాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వారి విషయంను చూసినచో వారు నిశ్చయమైన పిలుపుతో పిలువబడిరి. అనగా మరణం. ఫలితముగా తమ సంరక్షకుని సన్నిదికి చేరుకొనిరి. అల్లాహ్ తాలా వారితో మంచిగానే వ్యవహరించునని నేను కూడ వారి క్షేమమునే ఆశించుచున్నాను. కాని దేవుని ప్రమాణం!, నేను దేవుని సందేశహరుడనే అయినను నాతో ఎలా వ్యవహరించబడునో నాకు తెలియదు. మరల వారిట్లనిరి. ఆ తరువాత నుండి నేను ఎవరి పవిత్రతను గూర్చి సాక్ష్యమివ్వను అని తెల్పితిని. కాని ఈ విషయము నాకు చాలా బాధను కల్గించినది. ఆ తరువాత ఈ స్వప్నంను గూర్చి ఘటన ప్రస్తావించడం జరిగింది. ఆ స్వప్నంను హుజూర్ (స)కు కూడ వినిపించడం జరిగింది. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 871-872)

అనగా పై రెండు వేరు వేరు పుస్తకాలలో ఈ హదీస్‌ను గూర్చి వివరించడం జరిగింది. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచినాడు. పైగా వారికి తోడుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు కూడ గలవు. కావున వారి స్థాయిని ఎల్లప్పుడు పెంచుతూనే ఉండును గాకా!, వారి ఆదర్శవంతమైన జీవన విధానంను కూడ మనం మనలో అలవర్చుకోవలెను.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ వహబ్ బిన్ సాద్ బిన్ అబీ సరహ్(రజి). హజ్రత్ వహబ్ గారి తండ్రి పేరు సాద్. వీరు బనూ ఆమిర్ బిన్ లూయి తెగకు చెందినవారు. వీరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సాద్ బిన్ అబి సరహ్ గాని సోదరుడు. వీరి తల్లి గారి పేరు ముహాన బిన్తే జాబిర్. వీరి తల్లి గారు అష్హరి తెగకు చెందినవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 217, వహబ్ బిన్ సాద్ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996)

హజ్రత్ వహబ్ సోదరుడు అబ్దుల్లాహ్ బిన్ అబీ సరహ్ దైవవాణి లేఖకునిగా పని చేస్తుండేవారు. కాని చివరికి వారు ఇస్లాంను వీడిరి. వీరి సోదరుడు ఇస్లాంను వీడుటకు గల కారణంలను గూర్చి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు తెల్పిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి దైవవాణి లేఖకులలో అబ్దుల్లాహ్ బిన్ అబి సరహ్ ఒకరు. వీరికి హజ్రత్ ఉస్మాన్ బిన్ హప్ఫాన్ గారి తల్లి పాలు త్రాపించినారు. కావున ఇరువురు సోదరులైనారు. ఈ విషయం సీరతే హల్బియాలో గలదు. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా వ్రాసిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎప్పుడైనా ఏదేని దైవవాణి అవతరించినచో వారిని పిలిపించి వ్రాయించే వారు. ఒక రోజు వారు అల్‌ముమినూన్ అధ్యాయములోని 14,15వ సూక్తులు వ్రాయించుచుండిరి. హుజూర్ (స) ثُمَّ أَنشَأْنَاهُ خَلْقًا آخَرَ వరకు వ్రాయించగా దైవవాణి లేఖకుని నోట అనుకోకుండానే فَتَبَارَكَ اللَّهُ أَحْسَنُ الْخَالِقِينَ అను పదములు వెలువడెను. ఈ పదాలు ఆ అధ్యాయములోని 15వ సూక్తిలో గలవు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇది కూడ దైవవాణియే కావున వీటిని కూడ వ్రాయుమని లేఖకుడిని ఆదేశించిరి. గత సూక్తుల కారణంగా ఈ సూక్తి స్వభావికముగా అవతరించుననే వాస్తవాన్ని ఆ దురదృష్ట వంతుడు ఒక్క క్షణం కూడ ఆలోచించకుండా నా నోటి నుండి వెలువడిన పదములను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవవాణి అని వ్రాయిస్తున్నారని భావించి నవూజుబిల్లాహ్ హుజూర్ (స) స్వయంగా కల్పితముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను వ్రాయించుచున్నారని అభిప్రాయపడెను. ఫలితముగా అతడు ఇస్లాంను వీడి మక్కాకు వెళ్ళిపోయెను. మక్కా విజయం పొందిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హతమార్చాలని ఆదేశించిన వారిలో అబ్దుల్లాహ్ బిన్ అబి సరహ్ కూడ ఒకరు. కాని హజ్రత్ ఉస్మాన్ (రజి) వారికి అభయమును ప్రకటించిరి. ఆ అభయమును గూర్చి ఈ విధముగా లిఖించబడింది. మక్కాపై విజయం సాధించిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తనను హతమార్చాలని ఆదేశించినట్లు అబ్దుల్లాహ్ బిన్ అబి సరహ్‌కు తెలియగానే వెంటనే వారు తమ పాలు త్రాగిన వరుస సోదరుడైన హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ వద్దకు అభయమును తీసుకొనుటకు వెళ్ళి వారితో ఇట్లనిరి, ఓ సోదరుడా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను హతమార్చక ముందే నీవు వారి నుండి నాప్రాణాలను కాపాడుటకు నాకు అభయమును ఇవ్వుము అని వెడుకొనెను. సీరత్ హల్బియాలో ఈ విధముగా వ్రాయబడింది. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా వ్రాసిరి. అబ్దుల్లాహ్ బిన్ అబి సరహ్ హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ గృహములో నాలుగు రోజుల వరకు దాచుకొని యుండిరి. ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా ప్రజల నుండి ప్రతిజ్ఞ తీసుకొనుచుండగా హజ్రత్ ఉస్మాన్ (రజి) అబ్దుల్లాహ్ బిన్ అబి సరహ్‌ను హుజూర్ (స) సన్నిదికి తీసుక వెళ్ళి, వారి బైఅత్‌ను స్వీకరించాలని వేడుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా కొంత సమయం వరకు ఆలోచనలో పడిరి. కాని తరువాత వారి బైఅత్‌ను స్వీకరించిరి. ఈ విధముగా వారు మరల ఇస్లాంను స్వీకరించిరి. ( తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 139) (సీరత్ హల్బియా సంపుటి 3, పుట 130, బాబ్ జికర్ ఫతహ్ మక్కా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

అబ్దుల్లాహ్ బిన్ అబి సరహ్ ఎన్నో ఉపద్రవాలకు, విపత్తులకు కారణమగునటు వంటి చర్యలు చేపట్టెను అందుకే అతనిని హతమార్చమని హుజూర్ (స) ఆదేశించినారు. కేవలం అతడు ఇస్లాంను వీడినందుకు మాత్రమే వారిని హతమార్చమని ఆదేశించలేదు.

ఆసిమ్ బిన్ ఉమర్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ వహబ్ మక్కా నుండి మదీనాకు ప్రస్థానము చేసినప్పుడు వారు హజ్రత్ కుల్సూమ్ బిన్ హదమ్ గృహములో బస చేసిరి. హజ్రత్ వహబ్-హజ్రత్ సువైద్ బిన్ అమర్ మధ్య హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరభావమును ఏర్పాటు చేసిరి. వీరిద్దరు మౌతా యుద్ధములో అమరులైరి. హజ్రత్ వహబ్ బదర్ యుద్ధముతో పాటు ఉహద్, ఖందక్, ఖైబర్ యుద్ధములలో పాల్గొనిరి. అమరులైనప్పుడు వారి వయసు 40 సం॥లుండెను. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 217, వహబ్ బిన్ సఅద్ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్రూత్ 1996)

మౌతా యుద్ధము అనగా ఏమిటి? అది జరుగుటకు గల కారణలు ఏమిటి? అనే విషయాలు అత్తబుకాతుల్ కుబ్రాలో గలవు. మౌతా యుద్ధము జమాదివుల్ ఊలా హిజ్రి 8వ సం॥లో సంభవించెను. హజ్రత్ హారిస్ బిన్ ఉమైర్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దూతగా నియమించి ఒక ఉత్తరమిచ్చి బస్రా రాజు వద్దకు పంపిరి. వారు మౌతా అనే ప్రాంతమునకు చేరుకున్నప్పుడు వారిని షర్‌హబీల్ బిన్ హమ్మాని బిన్ అమర్ ఘస్సాని అడ్డుకొని హతమార్చెను. (సీరత్ హల్బియా ప్రకారం షర్ హబీల్ ఈరాన్ చక్రవర్తి సిరియా దేశంపై నాయకుడిగా నియమించిన ఒక అధిపతి) హజ్రత్ హారిస్ బిన్ ఉమైర్ కాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లం గారి మరే రాయబారి కూడ హతమార్చబడలేదు. ఈ సమాచారము ఆcహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు చేరగా ఇందుకు వారు చాలా బాధ పడినారు. కావున వారు యుద్ధము కొరకు ప్రజలకు పిలుపు నిచ్చిరి. సుమారు మూడు వేల సంఖ్యలో ప్రజలు గుమికూడిరి. వారందరికి సైన్యాధిపతిగా హ(జత్ జైద్ బిన్ హారిస యుందురు అని ఆcహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించిరి. ఒక తెల్లటి పతాకము సిద్ధము చేసి హ(జత్ జైద్‌నకు అందించుచు ఇట్లు ఉపదేశించిరి. హారిస్ బిన్ ఉమైర్ హత్యకు గురైన చోటుకు చేరుకొని ప్రజలను ఇస్లాం వైపు ఆహ్వానించుము. వారు స్వీకరించినచో మంచిది. లేనిచో వారికి వ్యతిరేకంగా అల్లాహ్ తఆలాతో సహాయము యాచించుము. వారితో యుద్ధము చేయుము. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 314, సిరియా మౌతా, దారుల్ అహయా అత్తరాసుల్ అరబ్ 1996)

హ(జత్ వహబ్ కూడ ఈ యుద్ధములో పాల్గొనిరి. ఈ యుద్ధమును గూర్చి మరి కొన్ని విషయాలను ప్రస్తావించెదను. హ(జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. మౌతా యుద్ధం కొరకు హ(జత్ జైద్ బిన్ హారిస్ (రజి)ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యాధిపతిగా నియమించి, ఇలా ఉపదేశించిరి. ఒకవేళ జైద్ వీరమరణం పొందినచో జాఫర్ సైన్యాధికారిగా కొనసాగును. ఒకవేళ హ(జత్ జాఫర్ కూడ వీర మరణం పొందినచో అబ్దులాహ్ బిన్ రవాహ్ మీకు సైన్యాధిపతిగా కొనసాగును. ఈ సైన్యాన్ని జైషె అమ్రా అని కూడ పిలిచేవారు. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వ మౌతా, హదీస్ 4261)

ఈ యుద్ధ ప్రస్తావనలో హ(జత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) కేవలం ఈ విషయమునే వ్రాసినారు. మరో కథనము ద్వారా తెలియునదేమనగా ఆ సమయంలో అక్కడ ఒక యూదుడు కూర్చొని యుండెను. అతడు ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయమును విని వెంటనే హ(జత్ జైద్ వద్దకు చేరుకొని ఒకవేళ ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతులైనచో మీ ముగ్గురిలో ఎవరు కూడ ప్రాణాలతో తిరిగి రారు అని తెలిపెను. అందుకు హ(జత్ జైద్ (రజి) నేను సజీవంగా వస్తానో రానో నాకు తెలియదు కాని ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతులు, దేవుని ప్రవక్త అని అతనికి సమాధానమిచ్చిరి. (ఫరీజయే తబ్లీఘ్ మరియు అహ్మది ఖవాతీన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 405-406)

ఆ యుద్ధ పరిస్థితులను గూర్చి, అమరులను గూర్చి అల్లాహ్ తాలా ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ముందుగానే తెలిపెను. ఈ విషయమును గూర్చి ఒక కథనము గలదు. హ(జత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు ఇట్లు తెల్పిరి. జైద్ (రజి) పతాకము తీసుకొనెను, వీరమరణం పొందెను, మరల జాఫర్ (రజి) పతాకమును పట్టుకొనును వారు వీరమరణం పొందెదరు, మరల అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి) పతాకమును పట్టుకొనును వారు కూడ వీరమరణం పొందెను. ఈ సమాచారంను తెల్పుచున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నులలో నుండి కన్నీరు కారుచుండెను. ఆ తరువాత ఖాలిద్ బిన్ వలీద్ సైన్యాధిపతి కాకున్నను ఆ పతాకమును పట్టుకొనును, చివరికి వారికి విజయము లభించును. (బుఖారి కితాబుల్ జనాయిజ్, బాబ్ అ(రజుల్ యన్‌హా ఇలా అహల్ మయ్యతి బినస్ఫిహి హదీస్ 1246)

అల్లాహ్ తాలా ఆ అనుచరులందరి స్థాయిని పెంచును గాకా! (ఆమీన్).

ఇప్పుడు నేను మృతి చెందిన కొందరి గురించి ప్రస్తావించి వారి జనాజ కూడ చదివింతును. వీరిలో మొదటి వ్యక్తి గౌ॥ మలిక్ ముహమ్మద్ అక్రమ్ మురబ్బి సిల్సిల గారున్నారు. 25 ఏ(ప్రిల్ తేదీన మాన్చస్టర్‌లో వీరు మృతి చెందిరి. اناللهواناالیہراجعون. వీరి పార్థివ దేహం ఇక్కడికి తీసుక రావడం జరిగింది. నమాజ్ తరువాత ఇన్షా అల్లాహ్ నేను బయటికి వెళ్ళి వీరి జనాజ నమాజ్‌ను చదువించెదను.

వీరు ఫి(బవరి 2, 1947లో గు(జాత్ రా(ష్టంలోని మల్కావాల్ జిల్లాలో జన్మించారు. 1961లో స్వయముగా బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. వీరి పెద్ద సోదరుడు మాస్టర్ అజీం సాహెబ్ గారు మొదటి అహ్మదీయులు. వీరు కూడ స్వయముగానే బైఅత్ చేసారు. వీరి ద్వారానే మలిక్ ముహమ్మద్ అక్రమ్ గారు బైఅత్ చేసినారు. వీరు ఒక వ్యాసంను వ్రాసారు. వారు అందులో తన గురించి ఈ విధముగా వ్రాసినారు. నేను రబ్వాలో విద్యాభ్యాసం చేయుటకు వచ్చాను, అక్కడి పరిస్థితులకు ప్రభావితుడినైనాను. ఆ తరువాతనే నేను బైఅత్ చేశాను . మొత్తానికి 1962లో నేను బైఅత్ తరువాత నన్ను నేను జమాఅత్ సేవ కొరకు అంకితం చేసుకున్నాను. బి.ఏ తరువాత షాహిద్ పట్టా పొందిన తరువాత అరబిలో ఫాజిల్ డిగ్రి కూడ పొందినారు. 1971లో వీరు ముబల్లిఘ్ సిల్‌సిలాగా నియమితులైనారు. హ(జత్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ గారు 1970లో మౌల్వీ అబుల్ బషారత్ అబ్దుల్ ఘఫ్ఫార్ గారి కుమార్తె అయినటు వంటి అమతుల్ కరీం గారితో వివాహం జరిపించినారు. వీరు పాకిస్తాన్‌లోని వివిద ప్రాంతాలలో మరియు ఇతర దేశాలలో సేవలందించారు.. యూ.కే‌లోని అక్సఫర్డ్ మరియు మనశ్చస్టర్, గ్లాస్కో, మరియు కార్డిఫ్ జమాఅత్‌లలో సుమారు 30 సంవత్సరాల పాటు సేవలందించినారు. వారు 448 సంవత్సరాల పాటు సేవలందించారు. యూ.కేలో వీరు చాలా సంవత్సరాల పాటు జల్సా సాలాన ఉప అధికారిగా కూడ బాధ్యతలను నిర్వర్తించారు. 71 నుండి 73 వరకు పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలలో వీరు సేవలందించారు. 73 నుండి 77 వరకు వీరు గ్యాంబియాలో సేవలందించారు. మరల 77 నుండి 79 వరకు కరాచిలో నియమితులైనారు. మరల 79 నుండి 80 వరకు రబ్వాలోని వకాలత్ తబ్షీర్‌లో నియమితులైనారు. 80 నుండి 83 వరకు నైజీరియా మిష్నరి కాలేజ్ ఇల్ అరూ లో ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహించిరి. మరల వీరు తిరిగి రబ్వాకు తిరిగి వచ్చిరి. 89 వరకు రబ్వాలో ఉన్నారు. 89 నుండి 2018 వరకు యూ.కేలో సేవలందించు బాధ్యతలను చేపట్టిరి. వీరు ముందుగా వీరి వయస్సును బట్టి 2007లో పదవి విరమణ పొందినారు. కాని తరువాత మరల వీరు సేవలందించుటకు నియమితులైనారు. అలా వారికి 2018 వరకు సేవలందించు భాగ్యము లభించినది. వఖ్ఫే జిందగి అంకిత భావంను కలిగి యుండును. కాని గత కొన్ని రోజులుగా వారు






అనారోగ్యముతో బాధ పడుచున్నందున పూర్తి స్థాయిలో సేవలందించ లేక పోవుచుండిరి. ఆ విధముగా వీరు మరల పదవి విరమణను పొందినారు. ఒక రకముగా మనం చెప్పదలచినచో వారు కొన్ని మాసాల పాటు నియమిత సేవలందించకుండా జీవనం గడిపినారు కాని ఒక విధముగా చూసినచో వారు సేవలందిస్తూనే మరణించినారు.

యూ.కే అమీర్ గారు వారిని గూర్చి ఈ విధముగా వ్రాసినారు. చాలా కష్టపడి పని చేసేవారు. విధేయతను ప్రదర్శించేవారు. ఎంతో సహనంను పాటించేవారు. వారికి అప్పగించిన జమాఅత్ పనిని ఎంతో బాధ్యతతో, న్యాయబద్ధముగా పూర్తి చేసేవారు. వారికి వెంటనే రిపోర్ట్ చేయు అలవాటు కూడ గలదు. మాన్చెస్టర్‌లో ఉన్నప్పుడు అక్కడ దారుల్ అమాన్ మస్జిద్‌ను నిర్మాణం జరుగుచుండెను. మలిక్ గారు ఆ మస్జిద్ కొరకు చందాను ప్రోగు చేయుటకు చాలా కృషి చేశారు.

అతావుల్ ముజీబ్ రాషిద్ గారిట్లు వ్రాపిరి. అక్రమ్ గారు సద్గుణములు, చాలా మంచి అలవాట్లు కలిగియుండిరి. ఎంతో సత్యవంతులు, నీతి నిజాయతి పరులు, గొప్ప వినమ్రులు, త్యాగస్ఫూర్తిగా యుండిరి. మంచి ఉత్సాహము, బాధ్యతాయుతంగా సేవలందించేవారు. ఖిలాఫత్ విధేయతలో ఎంతో ఉన్నత స్థాయికి చేరిన సేవకులుగా యుండిరి.

మజీద్ సయాల్కోట్ గారు ఈ విధముగా వ్రాసినారు. అనేక సుగుణాలకు వారు యజమాని. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గి ఉండేవారు. ప్రచారం చేయాలని తపన వారిలో అధికముగా ఉండేది. మేము చదువుకొనుచున్న రోజులలో వారు సెలువులపై మా గ్రామానికి ఒకసారి వచ్చారు. అక్కడ కూడ ప్రచారం చేయాలని వారు సూచించినారు. అలా వారు ప్రచారంలో నిమగ్నమై పోయారు. యువకులతో, వృద్ధులతో సేవలందించుటకు వారు తమ సెలవులను అంకితం చేసేవారు. వారు జీవత మంతయు ఎంతో విధేయతతో గడిపినారు.

అస్లం ఖాలిద్ గారు లండన్‌లో ప్రైవేట్ సెక్రటరిగా సేవలందిస్తున్నారు. వారు కూడ ఇలా వ్రాసినారు. తరువాత కాలంలో వీరు మా అతి సమీప బంధువులలో ఒకరు అయినారు. వారు వివాహం చేసుకున్నందున వారి అత్తగారి వైపు నుండి మాకు బందువులైనారు. వారిని ఎక్కడ నియమించినను వారు అక్కడి ప్రజల హృదయాలను ప్రేమతో గెలుచుకునేవారు. అనారోగ్య సమయంలో కూడ వారు ఎంతో బాధ్యతగా సేవలందించారు. మాన్చస్టర్ సభ్యులను గూర్చి ఎంతో ప్రేమగా తెల్పుచుండే వారు. జమాఅత్ సభ్యులతో ప్రత్యేకించి పిల్లలతో వారు చాలా మృదువుగా వ్యవహరించేవారు. అందుకు ఒక ఉదాహరణను తెల్పుచూ ఖాలిద్ గారు ఈ విధముగా వ్రాసినారు. అనా టి బాలలు నేడు యుక్త వయస్సులోకి ప్రవేశించి వివాహం కూడ చేసుకున్నారు. వారిలో ఒక యువకుడు ఇలా వివరించెను. నేను వివాహం చేసుకున్న తరువాత నాకు మొదటి సంతానం కలుగగానే నేను మౌల్వీ సాహెబ్ గారికి రాత్రి వేళలో ఫోన్ చేసి విషయంను తెల్పినాను. అందుకు అక్రమ్ గారు మొదట హృదయంలో ఇంత రాత్రివేళ నాకు ఫోన్ చేసి ఈ విషయం చెప్పవలసిన అవసరం ఏమిటి?. ఉదయం కూడ నాకు ఈ విషయంను గూర్చి తెలుపవచ్చును కదా! అని ఆలోచించెను. కాని నేను ఈ ఆలోచనలలో ఉండగానే ఆ యువకునికి ఒక మిష్నరితో ఉన్న అభిమానం వ్యక్తపర్చుతూ నా ఆలోచనలను కట్టి పడేసింది. ఆ యువకుడు ఇలా తెలిపెను. మురబ్బి గారు అల్లాహ్ తాలా నాకు ఎప్పుడు మొదటి సంతానంను అందించినను మొదట మీకే శుభవార్తను అందించెదనని నేను వాగ్దానం చేసుకున్నాను. కావున నేను ముందుగా మీకు ఈ శుభవార్తను అందజేశాను అని తెలిపెను. ప్రజలతో వారికి, వారికి ప్రజలతో ఎంతో అభిమానంలు ఉండేవి. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచును గాకా!, వారిని తన కరుణతో కప్పిపుచ్చును గాకా! వారి కుటుంబ సభ్యులకు సహనంను, ఓర్పును ప్రసాదించును గాకా!, వారి పార్థివ దేహం ఇక్కడ ఉన్నందున నేను నమాజ్‌ల తరువాత బయటికి వెళ్ళి జనాజ నమాజ్‌ను చదువించెదను.

రెండవ జనాజ పరోక్షమునది. అబ్దుష్షుకూర్ ముబల్లిఘ్ సిల్సిల గారిది. వీరు చౌద్రీ అబ్దుల్ అజీజ్ సియాల్కోటి గారి కుమారులు. ఏప్రిల్ 12వ తేదీన మృతి చెందిరి. اناللهوانااليهراجعون. వీరు నవంబర్ 10, 1935లో జన్మించిరి. జన్మత: అహ్మదీయులు. వీరి తాత గారు 1901లో బైఅత్ చేసినారు. అబ్దుష్షుకుర్ గారు 12వ తరగతి వరకు చదువుకొనిరి. ఆ తరువాత షాహిద్ డిగ్రి పొందినారు. ఆ తరువాత మౌల్వీ ఫాజిల్ పూర్తి చేసినారు. 1956లో జీవితంను అంకితం చేసినారు. అంతకు ముందు వారు రైల్వే డిపార్ట్‌మెంట్‌లో టైపిస్ట్‌గా పని చేశారు. 1962లో మౌల్వీ ఫాజిల్ పరిక్షలు ఉత్తీర్ణులైనారు. 1963లో జామిఅ అహ్మదియ్యా నుండి షాహిద్ డిగ్రి పూర్తి చేశారు. 1963 జులైలో వీరు రెండవ వకాలతే మాల్ గా నియమితులైనారు. ఆ తరువాత రబ్వాలోని అనేక కార్యాలయాలలలో పని చేశారు. 64లో ఇస్లాం ప్రచారం నిమిత్తం సెరిలివన్‌కు పంపడం జరిగింది. నవంబర్ 68 వరకు అక్కడే వారు సేవలందించారు. డిసంబర్ 70 నుండి 73 వరకు ఘానాలో సేవ లందించారు. 75 నుండి 78 వరకు గెంబియాలో ఉన్నారు. 1980 నుండి 1986 వరకు లైబిరియాలో ఉన్నారు. ఈ దేశాలలో వీరు అమీర్‌గా మరియు మిష్నరి ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టినారు. 1990 నుండి వీరు నాయబ్ వకీలుత్తబ్షీర్‌గా నియమితులైనారు. నాయబ్ వకీలుల్ మాల్ సాలిస్, సెక్రటరి ఆబాది కమిటి, నాయబ్ వకీలుల్ మాల్ సానిగా కూడ సేవలందించారు. 1995లో పదవి విరమణ పొందినారు. 2004 వరకు మరల నియమిత పదవులలో సేవలందించారు. 2004లో కన్నులలో నల్లటి పూత వచ్చినందున వారు మరల పదవి విరమణ చేశారు.

అమెరికాలో ఉంటున్న వీరి కుమారులు డా॥ అబ్దుల్ సుబూర్ గారు ఈ విధముగా వ్రాసినారు. మా తండ్రి గారు చాలా సాధరణ జీవితం జీవించేవారు, చాలా శ్రమ పడేవారు. లైబీరియాలో వారు అమీర్‌గా, మిష్నరి ఇంచార్జ్‌గా తబ్లీఘీ, తాలీమి పనులలో నిమగ్నమై ఉండుటను మేము చూసేవారము. ఎల్లప్పుడు జుమా ప్రసంగాల కోసం చాలా ఓర్పుతో అంశాలను సిద్ధంగా చేసేవారు. ఖుర్‌ఆన్ కరీం, అహదీసులు, పుస్తకాలు, బైబిల్ నుండి ఆధారాలను సేకరించి ఎంతో ఉన్నతమైన ప్రసంగాలు చేసేవారు. క్రైస్తవులతో, ముసల్మానులతో ఆధారాలతో ప్రచారం చేసేవారు. ఎంతో ప్రేమగా సంభాషించేవారు. మేము మా చదువులకు కొద్ది పాటి ఆదయంతోనే సర్దుకున్నాము. మా అందరిని ఉన్నత చదువులతో మెరిపింప జేసినారు.

మహ్మూద్ తాహిర్ గారు ఖాయిద్ అమూమి అన్సారుల్లాహ్

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

పాకిస్తాన్ ఇట్లు వ్రాసిరి. చాలా మౌనముగా సేవలందించేవారు. తమ పనిపై మాత్రమే దృష్టి సారించేవారు. మంచి సలహాలిచ్చేవారు. నాయిబ్ వకీలుత్తబ్శీర్ షేఖ్ హారిస్ గారిట్లు వ్రాసిరి. వారు చాలా నిరాడంబరులు, సాదా మనస్కులు. చాలా సున్నితమైన స్వభావికులు. ఖిలాఫత్, సంస్థ పట్ల విశ్వసనీయులు, త్యాగస్ఫూర్తులు.

జర్మనిలో నివాసముంటున్న హైదర్ అలి గారు ఈ విధముగా వ్రాసినారు. అబ్దుల్ షకూర్ గారు చాలా సుగుణాలకు యజమాని. ఎంతో స్వచ్ఛత గలవారు, న్యాయబద్ధులు. జమాఅత్ ధనమును ఎంతో పొదుపుగా ఖర్చు చేసేవారు. ఒక నిష్టాపరుడు, నిబంధనలను పాటించేవారు. లైబీరియాలో గల జమాఅత్ గ్రంథాలయమును ఎంతో చాకచక్యముగా నిర్వహించినారు. వాటి ద్వారా వచ్చిన ఆధాయంతో మస్జిద్‌ను మరియు మిషన్ హౌజ్‌ను పున నిర్మాణం చేసిరి. చిన్న స్థలంలోనే ఒక కాంప్లెక్స్‌ను నిర్మించిరి. అందులోనే గ్రంథాలయము మరియు అతిథి గృహమును ఏర్పాటు చేసినారు. పురుషులకు స్త్రీల కొరకు మస్జిద్‌లో వేరు వేరు బాగాలను ఏర్పాటు చేసినారు. మురబ్బీ కొరకు కూడ ఒక గృహాన్ని నిర్మించినారు. మస్జిద్‌ను నిర్మించుచున్న సమయంలో స్వయముగా మౌల్వీ సాహెబ్ గారు కూలీలతో పాటు పనులు చేసేవారు. హైదర్ అలి గారు మరల ఇలా వ్రాసిరి. 1986లో నేను వారి నుండి బాధ్యతలను స్వీకరించినప్పుడు వారికి అక్కడి వారు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసినారు. మస్జిద్ మరియు మిషన్ హౌజ్‌ను నిర్మించిన సమయంలో వీరు చాలా బాధ్యతతో కష్టంతో పని చేసినారని వివరించడం జరిగింది. అందుకు వారు ఎంతో వినయముగా ఇట్లు ప్రసంగించిరి. నా కన్న ముందు ఇక్కడ ఉన్నటువంటి ముబల్లిఘ్ గారు మస్జిద్ కొరకు ఇక్కడ స్థలమును కొనుగోలు చేయు భాగ్యమును పొందినారు. నా కాలంలో వీటిని పూర్తి చేయు భాగ్యమును అల్లాహ్ తాలా నాకు కల్పించినాడు.

మూడవ జనాజ గౌ॥ ముహమ్మద్ సాలిహ్ ముహమ్మద్ ముఅల్లిమ్ వఖ్ఫె జదీద్ గారిది. వీరు 21 ఏప్రిల్ 2019వ తేదీన సహజ మరణము పొందిరి. اناللهوانااليهراجعون. వీరి మునితాత (తల్లి తరపున) అల్లాహ్ బఖ్ష్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు. సూర్య చంద్ర గ్రహణ సంకేతమును చూచి వీరు లోధ్రాం ప్రదేశము నుండి నడుచుకొంటూ ఖాదియాన్ చేరి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తమున బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.

నాలుగవ జనాజ గౌ॥ మవేషె జుమా తన్జానియా గారిది. వీరు 13 మార్చిన మృతి చెందిరి. اناللهوانااليهراجعون. ఖిలాఫత్ పట్ల అమితంగా అభిమానము కలిగియుండిరి. గౌ॥ ముబల్లిఘీన్లు, జమాఅత్ హోదాదారులను చాలా గౌరవించేవారు. జమాఅత్ వ్యవస్థను గట్టిగా పాటించేవారు. ప్రచారము గురించి చాలా ఉత్సాహము, ఉల్లాసము కలిగియుండిరి. చందాల చెల్లింపులో ముందుండేవారు. అల్లాహ్ తఆలా వీరందరిని కరుణించి, క్షమించుచు, స్థాయి అంతస్థులను పెంచుగాక!

**ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

(12వ పేజి తరువాత) కేవలం వారికి, వారి నాయకుని పట్ల స్వచ్ఛమైన ప్రేమ ధ్యాస మాత్రమే ఉండేది.

దేవుని తరువాత ఒకవేళ నేను ఎవరినైన ఆరాదిస్తున్నచో అది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారినే.

అలా చేయడం ఒకవేళ అవిశ్వాసమైనచో ప్రపంచములో నాకన్న పెద్ద అవిశ్వాసుడు మరెవ్వరు లేరని నేను తెలుపుచున్నాను.

దేవునిపై గల ప్రేమ తరువాత నేను హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో లీనమైనాను. ఒక వేళ ఎవరి దృష్టిలోనైన ఈ విషయం అవిశ్వాసమైనచో దేవుని పై ప్రమాణం చేసి తెలుపుచున్నాను, ప్రపంచములో అందరికన్న పెద్ద అవిశ్వాసున్ని నేనే.

వాస్తవమేమనగా ప్రేమాభిమానాలు గల ప్రపంచంలో ఇది చాలా అరుదైన పంక్తి.

**అభిమానాలు, త్యాగములు, స్ఫూర్తిల, ఆధారముః-**

ప్రియ శ్రోతాలారా! ప్రేమ, కస్తూరి సువాసన ఆ రెండు ఎంత దాచినా దాగవు. అన్ని చోట్ల వాటిని గూర్చి చర్చలు జరుగుతూనే ఉంటాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హృదయములో తమ నాయకుడు హజ్రత్ ముమమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం కోసం తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుటకు సిద్ధపడునంత అభిమానం యుండెను. ఇందుకు ప్రపంచమే ఒక సాక్ష్యం. దైవదూతలు కూడ ఇందుకు సాక్ష్యమిచ్చిరి. తమ కుటుంబ సభ్యులు బందుమిత్రులు, ఇతరులందరు కూడ ఈ విషయన్ని అంగీకరించిరి. ఇదే ఆ ప్రేమాభిమానానికి చెరగని గుర్తింపు. అందువలనే అల్లాహ్! తాలా వారికి ఈ కాలపు మార్గదర్శకత్వపు బాధ్యతలను అప్పగించెను. అందుకే వారు ఇలా తెల్పిరిః-

"ఒక సారి నాపై దైవ వాణి అవతరించినది. దాని అర్థం ఏమిటనగా దైవదూతలు అన్వేషణలో ఉన్నారు. అనగా ధార్మిక పునరుద్ధరణ కోసం దైవాదేశముతో ఉత్తేజంలో ఉన్నారు. కాని ఆ కార్య నిర్వహణ కోసం సరైన వ్యక్తిని పొందలేక పోతున్నారు. అందుకే వారు అన్వేషించ సాగిరి. ఆ అన్వేషణలోనే నేను ఒక స్వప్నములో ఈ విధముగా చూసాను, కొందరు ఒక శ్రద్ధాలుడి కోసం అన్వేషించ సాగిరి. వారిలో ఒక వ్యక్తి నా ముందుకు వచ్చి నా వైపు సంజ్ఞ చేయుచు "హజ రజులున్ యుహిబ్బు రసూలుల్లాహ్" అనగా ఈ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితమైన అభిమానమును కల్గియున్నాడని తెల్పెను. ఈ పదము యొక్క భావం ఏమనగా ఈ కార్యనిర్వహణ కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమను కల్గియుండుట అనివార్యము. కావున ఆ అర్హత ఈ వ్యక్తిలో గలదు.

(బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహాని ఖజాయిన్;598)

ఇతరుల సాక్ష్యం కోసం బాబు ముహమ్మద్ ఉస్మాన్ లక్నవి గారి ప్రసంగాన్ని ప్రవేశ పెట్టుచున్నాను. వారు 1918 సం॥లో ఖాదియాన్ వచ్చి ఒక హైందవ వ్యక్తి లాలా బడామల్, లేదా బహుశా లాలా మలామల్‌ను కలిసిరి, వీరి ఇరువురి పేర్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రచనలలో మనకు అనేక మార్లు మనకు తారస పడుతుంటాయి. మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను బాల్యం నుండి చూసినారు కావున వారి వ్యావహారశైలి ఎలా యుండెను? అని ప్రశ్నించిరి. అందుకు వారు సమాధానముగా,

"నేటి వరకు తమ ప్రవక్త పట్ల ఇంత అభిమానం కల్గియున్నా ఏ ముస్లిం వ్యక్తిని నేను చూడలేదు"

(సీరతుల్ మహ్ది భాగం 3, పుట 19)

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మొదటి భార్య సంతానము వలన కల్గిన కుమారులలో ప్రథమ కుమారుడు, ఖాన్ బహదూర్ అనే బిరుదును పొందిన క్రీ॥శ॥ మిర్జా సుల్తాన్ అహమ్మద్ గారు. డిప్టి

కమిషనర్ అధికారం నుండి పదవి విరమణ పొంది, ప్రపంచములో తన కంటూ గొప్ప ప్రాముఖ్యతను సాధించుకొనిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారి జీవితంలో వారిపై విశ్వాసం తీసుకు రాకున్నను, రెండవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

హజ్రత్ బషీర్ అహ్మద్ యం.ఏ (ర) గారు ఇట్లు తెల్పిరిః- వారు అహ్మదీయేతరులుగా ఉన్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సులక్షణాలను, వారి అలవాట్లను గూర్చి తెలుసుకోవలనే కుతూహలం నాలో కల్గినందున, నేను వారిని ప్రశ్నించగా, అందుకువారు ఇలా సమాధానం ఇచ్చిరిః-

"నేను ప్రత్యేకించి నాన గారిలో (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం గారిలో) చూసిన విషయము ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాటను కూడ సహించే వారు కాదు. ఒక వేళ ఎవరైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి వ్యతిరేకముగా చిన్న మాట మాట్లాడినను వారి (అ) ముఖం ఎరుపు రంగుగా మారేది. కోపం వలన కన్నులు బెదిరింపుగా చూసేవి. వెంటనే అక్కడి నుండి వారు వెళ్లిపోయో వారు.(మరల ఇట్లనిరి) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని, నాన్న గారు చాలా అభిమానించేవారు, ఇలాంటి ప్రేమను నేను మరోకరిలో చూడలేదు. ఇలా మిర్జా సల్తాన్ అహ్మద్ గారు ఈ మాటనే పదేపదే ఉచ్చరించేవారు"

(సీరాత్-ఏ- తయ్యిబా పుట 34, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు.)

అదే విధముగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు స్వయముగా ఇలా తెల్పిరిః- "నేను ఒకరోజు తప్పకుండా మరణించ వలసినదే, ఆ ఆకాశ చక్రవర్తిపై మనస్పూర్తిగా ప్రమాణం చేస్తు తెల్పునది ఏమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి చర్చించు నప్పుడు, వారి (స) నామమును ఉచ్చరించు వేళలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కన్నుల వెంట నీరు దారలుగా కారక పోవడంను, నేను ఏన్నడు చూడలేదు. వారి (అ) హృదయము, మేథస్సు శరీరమంతయు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో మునిగి పొయినది."

శ్రోతలారా! హజ్రత్ మౌలాన గులాం రసూల్ రాజీకి గారు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల మిర్జాగులాం అహ్మద్ గారికి గల ప్రేమాభిమానలను వీక్షించే అహ్మదీయ్యత్‌ను స్వీకరించిరి. వారికి హజ్రత్ మౌల్వీ ఇమామోద్దీన్ (ర) గారి సన్నిధిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ సలల్లాహు (అ) రచనలలో ఒకటైన అయినా కమాలాతే ఇస్లాం, మరియు ఆ రచనలలో గల కొన్ని పద్యాల పుటలు లభించగా వాటిని చూసి వారు ఇట్లు తెల్పిరి.ః-

"నేను పద్యాల పుటలు చదవడం ప్రారంభించగానే అందులో ఈ పద్యమును వచ్చినది."

ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అద్భుత తేజస్సు గలదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే అద్భుత వజ్రవైఢూర్యం.

నేను ఈ పద్యమును ప్రారంభము నుండి చివరి వరకు శ్రద్ధతో చదివాను. ఫలితముగా నాలో ఏర్పడిన భావతత్వం వలన నా కన్నుల వెంట నాకు తెలియకుండానే కన్నీటి దారులు ప్రవహించసాగెను. నేను చివరి పంక్తికి,

"వాస్తవానికి మహత్యములు నేడు బహిర్గతము కాకున్నను -ముహమ్మద్ (స) శిష్యుడి ద్వారా అవి నేడు బహిర్గతమగును."

వరకు చేరుకోగానే ఇంతటి అద్భుత మహత్యమును ప్రదర్శించు ఆ మహా పురుషుని సాన్నిహిత్యం లభించినచో ఎంత భాగుండునో అని హృదయములో ఆ కాంక్ష మెదలయ్యెను. ఆ తరువాత నేను ఆ పద్యమును పూర్తిగా చదివి ఆ పుటను త్రిప్పి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి మరో పద్యపు లేఖనమును పొందినాను.

నలువైపుల నా దృష్టిని కేంద్రీకరించి చూసాను.- హజ్రత్ ముహమ్మద్ (స) వంటి ధర్మమును, నేను ఎక్కడ చూడలేదు.

ఈ పద్యమును కూడ చదువుచూ,

"అవిశ్వాసుడు, మొసగాడు, కపటుడు, అని నాకు నామకరణం చేసారు.

సమాజ చింతనలో ఎన్నో పేర్లు పెట్టబడ్డాయి నాకు."

నేను ఈ పంక్తి వరకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అవిశ్వాసుడు మొసగాడు, కపటుడు అని పిలుచూ వారిపై నా హృదయములో చాల కోపం కల్గినది. మౌల్వీ ఇమామోద్దీన్ (ర) గృహము నుండి బయటికి వచ్చినచో ఆ మహపురుషున్ని గూర్చి తెలుసుకోవలనే తపన నాలో కల్గుచుండెను. అందుకే వారి రాక కోసం ఎదురు చూస్తున్నాను. మౌల్వీ గారు ప్రాంగణంలోకి రాగానే ఈ పద్యాలు ఏ మహా పురుషునివి. వారు ఏ యుగానికి చెందినవారని నేను ప్రశ్నించగా, మౌల్వీ గారు (ర) ఈ వ్యక్తి పేరు మౌల్వీ గులాం అహ్మద్. వారు తానే మసీహ్ మరియు మహ్దీ నని కూడ వాగ్దనం చేసినారని, గుర్దాస్‌పూర్ జిల్లా ఖాదియాన్ గ్రామములో నేటికి యున్నారని సమాధానం ఇచ్చిరి. ఆ సమధానం వినినా వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి కోసం నా నోటి నుండి వచ్చిన మొదటి పదం,"

"ప్రపంచ మొత్తములో వీరిని మించిన ముహమ్మద్ ప్రవక్త అభిమాని మరొకరు లేరు కావచ్చును."

(హయాతె ఖుదూసి పుట 16-18)

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచర వర్గంలో ఒకరు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ఉండేవారు, వారు ఉన్నత చదువులు చదువక పోయినను, సమయస్పూర్తితో సమాధానం ఇచ్చే వారి లక్షణం వలన వారిని ఆచార్యులని పిలుచుకొనే వారు. వారు చాలా స్వచ్ఛత గలవారు. కాని క్రోపము, ఉద్రేకముల సమయంలో అప్పుడప్పుడు వారు తమ సమతూల్యతను పోగొట్టుకునే వారు. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సమావేశ మందిరంలో ఒక అనుచరుడు ఫలాన చోట, ఫలాన వ్యతిరేకుడు హుజూర్ గారిని ఉద్దేశించి చాలా చులకనగా మాట్లడినాడు, దూషించినాడని, తెల్పగా ఈ ఆచార్యుల వారు చాలా ఉద్రేకమునకు లోనై, ఒకవేళ అక్కడ నేను ఉన్నచో అతని తలను పగల కొట్టి వాడినని సమాధానం ఇచ్చిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అలా చేయకుడదని, మనము సహనం, ఓర్పు రెండింటినీ ప్రదర్శించాలని వారికి నచ్చజెప్పిరి. అందుకు ఆ ఆచార్యుల వారు కోపంలో ఉన్నందున ఆవేశంతో ఇలా అనిరి. వా! మీ నాయకున్ని (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఎవరైన ఏమైన అన్నచో వెంటనే వారిని ముబాహిల కోసం ఆహ్వానించి, వారిని నరకమునకు పంపుతారు. కాని మేము మాత్రం మా గురువుని ఎవరైన, ఏమైన అన్నచో సహనం వహించలా?.

శ్రోతలారా! ఆచార్యుల వారు ఇక్కడ దురసుగా వ్యవహరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను మించి సహనం పాటించిన వారు ఈ ప్రపంచములో ఎవరున్నారు?, ఎక్కడున్నారు?, అయినా కూడ ఈ చిన్న వాక్యము ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి గల అభిమానం బహిర్గతమవుతుంది. ఇందుకు ఉదా॥ ఈ ప్రపంచములో మరెక్కడా మనకు లభించదు.

శ్రోతలారా! హజ్రత్‌ముహమ్మద్ (స) గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో పౌరుషం ఉండేది. చూపరులకు పదునైన ఖడ్గంలా

కనిపించేది. ఈ క్రమంలో ఒక వాక్యము వినిపించెదను. ఇది ఒక ముస్లిమేతర ధార్మిక నాయకుడిని వాక్యం. అతడు ఆ కాలంలో ఎంతో, ధైర్యంగా హజ్రత్ ముహమ్మద్ (స) కు వ్యతిరేకముగా దూషణలు చేసేవారు. అతని నాలుక వారి (స) కు వ్యతిరేకముగా కత్తెర వలె పని చేసేది. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రైలు కోసం ఎదురు చూస్తూ స్టేషన్‌లో కూర్చుండిరి. ఆ వ్యక్తి వారి వద్దకు వచ్చి వారి (అ) కి సలాము చేసెను. అతని సలాంకు హుజూర్ (అ) ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తమ దృష్టిని మరొక వైపు త్రిప్పుకొనిరి. అతడు రెండవసారి రెండవ వైపుకు తిరిగి సలాం చేసేను. అయినా కూడ హుజూర్ (అ)గారు మౌనం పాటించిరి. అందుకు ఆ ముస్లిమేతర ధార్మిక పండితుడు నిశబ్దంగా వెనుదిరిగి వెళ్ళి పోయెను. అక్కడ వున్న అనుచరులలో ఒకరు బహుశా హుజూర్ గారు అతని సలామును వినలేదు కావచ్చునని భావించి, హుజూర్ సన్నిధికి వెళ్ళి, హుజూర్ ఫలాన వ్యక్తి మీకు సలాములు తెల్పినాడు అని విన్నవించెను. ఆ అనుచరుడి నోటి వెంట ఆ పదాలు వినగానే

"మన ప్రవక్తను దూషించుచూ, నాకు సలాములు తెల్పుచున్నాడా,"

అని హుజూర్ (అ) ఆవేశంతో సమాధానం ఇచ్చిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హుజూర్ గారికి ఎంతో మంది హిందువులు, సిక్కులు, మొ॥ వారు మిత్రులు గలరు. వారందరితో ఎంతో అన్యోన్యతతో మెలిగే వారు. కాని ఒకసారి పౌరుషం చూపవలసిన సమయం వచ్చినప్పుడు వారు తప్పకుండా పౌరుషంను ప్రదర్శించేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు, హుజూర్ గారికి ప్రవక్త (స) పట్ల గల పౌరుషంను గూర్చి వివరించుచూ ఒక వాక్యమును ఇలా వినిపించిరి.

"రెండవ ఖలీఫా గారు మాకు ఇలా వినిపించే వారు. డిసెంబర్ 1907వ సం॥లో ఆర్యులు వచూవలి లాహౌర్‌లో జల్సా ఏర్పాటు చేసారు. ఆ జల్సాకు ఇతర ధర్మాల వారిని ఆహ్వానించిరి. వారి ఆహ్వానాన్ని స్వీకరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసంను వ్రాసి, హజ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్ (ర) గారి పర్యవేక్షణలో కొంతమంది జమాఅత్ సభ్యులను ఆ జల్సాలో పాల్గొనుటకు పంపిరి. కాని ఆర్యులు నిబందనలను ఉల్లంఘిస్తూ వారి ఉపన్యాసములో హజ్రత్ ముహమ్మద్ (స) ని దూషించు పదములను చాలా కఠినముగా ఉపయోగించిరి. ఆ కార్యక్రమము గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు సమాచారం అందగానే వారు (అ) మన జమాఅత్ సభ్యులు ఆ సమావేశం నుండి ఎందుకు లేచి బయటకు రాలేదని వారిపై ఆక్రోషంను ప్రదర్శించిరి. అంతే గాకా హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించు సమావేశంలో ఒక ముస్లిం వ్యక్తి కూర్చొని ఉండడం అత్యంత అల్పమైన విశ్వాసి లక్షణమన్ని కూడ తెల్పిరి. ఆ సందర్భములో వారి (అ) ముఖము ఎర్రగా మారినది. అంతేగాకా మన సభ్యులు ధార్మిక పౌరుషంను ప్రదర్శించలేదని, ఆర్యులు దూషించడం ప్రారంభించిన వెంటనే అక్కడి నుండి రావలసినదని వారు (అ) చాలా కోపగ్రస్థులైరి."

(సీరతుల్ మహ్దీ, భాగము1, ఉల్లేఖనం సంఖ్య 196)

ప్రియ శ్రోతలారా! ఆ సమావేశంలో ఆర్యులు ఇస్లాం ధర్మముపై, ఇస్లాం ధర్మస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవితంపై చేసిన ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ రచనలో ఒకటైనా చష్మామాఆరుఫత్ పుస్తకంలో కూలంకుశంగా సమాధానాలను వ్రాసిరి. అదే విధముగా హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం మరియు ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని విజ్ఞాన, వివేక ఆధారాలతోనే గాకా, తమ ఉనికిని కూడ అందుకు ఆధారముగా చూపిరి.

ఇస్లాం ధర్మము సజీవ మైనదని, తెల్పుచు వారు (అ) ఇతర ధర్మాల వారిని పోటికి ఆహ్వానించుచూ ఇట్లు తెల్పిరి.ః-

ఈ భూమిపై ఇస్లాం ధర్మము ఎంత పవిత్రమైనదనగా, దాని సత్యతను నిరూపించుటకు ఒకవేళ అవిశ్వాసులందరు ఒకవైపు ఉండి, మరోవైపు నేను ఒక్కడినే ఉంటూ, మా దైవ ఆస్థానంలో ఏదేని అద్భుతంను ప్రదర్శించమని ప్రార్థించినచో అతడు తప్పకుండా నా ప్రార్థనను ఆలకించి నాకు సహాయమును అందించునని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ సహాయం నేను వారందరి కన్నా ఉత్తముడైనందునే కాకుండా కేవలం నేను మనస్ఫూర్తిగా హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వాసించిన కారణం చేతనే లభించును."

(చష్మా-ఎ-మాఆరుఫత్-పుట 324)

అదే విధముగా 1893 వ సం॥ లో అమృతసర్ పట్టణ సమీపంలో గల జండియాల అనే ప్రాంతంలో క్రైస్తవులతో (జంగే ముఖద్దస్) పవిత్ర యుద్ధం నామముతో చర్చా సమావేశం నిర్వహించబడినది. డాక్టర్ మార్టన్ క్లర్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి (అ) అనుచరులను తేనేటి విందుకు ఆహ్వానించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కేవలం అతడు హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించి నందున మరియు వారి (స) ని అసత్యపు ప్రవక్తగా (నవూజ్ బిల్లాహ్) భావించినందున ఆ తేనేటి విందును నిరాకరించిరి. ఆ ఆహ్వానంను వారు (అ) ఇష్టపడకుండిరి. అంతే గాక వారి తప్పుడు సిద్దాంతాలను ఖండించే విషయములో కాకుండా మరే సందర్భములో కూడ వారితో కూర్చోవడానికి మన మనస్సు అంగికరించ కూడదని తేల్పిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్ (అ) సేకరణ యాకుబ్ అలీ ఇర్ఫాని గారు 272)

ప్రవక్త పట్ల గల పౌరుషమునకు చెందిన మరోక సంఘటనను వినుము.ః-

వారి (అ) పినతల్లి (మిర్జా గులాం హైదర్ గారి భార్య) గారి నోటి నుండి ప్రవక్త సల్లల్లాహ్ (అ) ను గౌరవించుటలో చిన్న తప్పిదము జరిగినది. అందుకు వారికి తమ పినతల్లి పట్ల గల గౌరవ మర్యాదలు, ప్రేమ పూర్వక భావాలు ఉన్నా కూడ, వారి (అ) కి ఆ సంభాషణ వలన చాలా బాధ కల్గినది, ఫలితముగా వారు భుజించుచున్న భోజనంను వీడి వారి ఇంటి నుండి బయటకు వచ్చిరి. ఆ తరువాత వారి ఇంటికి వెళ్ళడమే మానివేసిరి.

(సీరత్ మసీహ్ మౌవూద్, సంపుటి 2, పుట 270)

అల్లాహ్! అల్లాహ్! తమ ప్రియతమ గురువు కోసం ఎంతటి పౌరుషం, ఎంతటి ఉన్నత్తమైన ఆదర్శమును, సులక్షణాలను ప్రదర్శించుటకు ధైర్యం చూపిరి.

(రాబోవు సంచికలో)


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 30 MAY 2019 Issue No. 22

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత చరిత్ర.

## (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి త్యాగ స్ఫూర్తి.)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వస్సలాం గారి పావనమైన జీవితంలో వెలుగొందు ప్రత్యేకమైన అంశం హజ్రత్ ముహమ్మద్ సల్లెల్లాహు అలైహి వస్సలాం గారి స్వభావమునకు చెందిన సులక్షణాల పట్ల అత్యంత ప్రేమాభిమానలు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నైజంలో అల్లాహ్ తాలా పై గల అభిమానం తరువాత, వారి ప్రియతమ నాయకుడి అభిమానమే ఇస్లాం చరిత్రలో మరొకరు కనిపించని స్థాయిలో ఒదిగి పోయినది. అంతే గాక వారి (అ) కి వారి ప్రియతమ నాయకుడు, ప్రవక్తలందరికి అధిపతి, దేవుని ప్రేమ స్వరూపుడు. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా (స) గారి పట్ల త్యాగస్ఫూర్తిని, స్థాయిని చేరుకొనునంతగా అభిమానం కల్గియుండిరి.

మరొక విధముగా తెలుప దలచినచో ఆ మహ ప్రవక్త కోసం తన సర్వస్వంను అర్పించుటయే తన జీవిత లక్ష్యముగా భావించుకొనిరి. నిజమైన అభిమానమునకు కావలసిన అర్హతలన్నియు వారి (అ)లో గలవు. ఆ మహ ప్రవక్త అభిమానముతో వారి (అ) ప్రతి వెంట్రుక ముడిపడి యున్నది. లేదా ప్రవక్తల పట్ల అభిమానం, త్యాగ స్ఫూర్తిలో వారి(అ) పరిపూర్ణ ప్రావీణ్యత లభించినదని చెప్పుకోవచ్చును. ఇంతటి ప్రావీణ్యత నేటి వరకు ఏ ఒక్కరికీ కూడ లభించ లేదు, ఇకపై కూడ మరెవరికీ లభించదు. ఈ ప్రేమాభిమానాలు, ఆకాంక్ష వారి (అ) బాల్యం నుండి వారి అణువణువులో గలదు. వారు (అ) ఇట్లు తెలిపిరిః– అనగాః– ఓ రసూలుల్లాహ్ః– నేను పాలు త్రాగు వయస్సు నుండి నా అణువణువులో నీ అభిమానం ఒదిగి యున్నది. (ఆయినా కమాలాతే ఇస్లాం పుట;27)

అందువలనే యుక్త వయస్సు ఆరంభములోనే సత్య స్వప్నం ద్వారా వారికి తమ ప్రియతమ నాయకుడు, స్పష్టికారకుడు హజ్రత్ ముహమ్మద్ (స) గారిని దర్శించుకునే భాగ్యము లభించినది. ఆ దర్శనభాగ్యం తరువాత నుండి వారి జీవితపు చివరి క్షణం వరకు ప్రవక్తగారి అభిమానంలో లీనమై జీవితంను గడిపిరి. (సీరతుల్ మహ్దీ సంపుటి; పుట 550, రివాయత్ సంఖ్య 572) ప్రవక్త గారి ఆస్థానంలో ప్రథమ ప్రవేశంను గూర్చి అత్యంత అద్భుతముగా వర్ణించుతూ వారు (అ) ఇట్లు తెల్పిరిః–

యుక్త వయస్సు ప్రారంభ సమయంలో ఒక రాత్రి స్వప్నంను చూపాను. ఆ స్వప్నంలో నేను ఒక విలాసవంతమైన భవనంలో యున్నాను. అది చాలా పరిశుభ్రముగా, అందముగా యున్నది. ఆ భవనములో హజ్రత్ ముహమ్మద్ (స) గారిని గూర్చి చర్చించు కోసాగిరి. అచట ఉన్న జనులతో హుజుర్ గారు ఎక్కడు న్నారని నేను ప్రశ్నించితిని. వారు ఒక గది వైపు సంజ్ఞ చేసిరి. నేను ఇతరులతో కలసి ఆ గదిలోకి ప్రవేశించితిని. నేను హుజుర్ (స) గారి సన్నిదికి చేరుకోగానే హుజుర్ (స) గారు నన్ను చూసి చాలా ఆనందించిరి. వారి అంద చందాలు, వారి మృదుత్వము, వారి ప్రేమా, ఆప్యాయతలో కూడిన చూపులు నేటి వరకు నాకు గుర్తున్నవి. వాటిని నేను ఏన్నడు మర్చిపోలేను, వారి ప్రేమ నన్ను ఆకర్షించినది. వారి అందమైన రూపురేఖలు నన్ను వారి అభిమానిగా మార్చి వేసినవి. (ఆయినా కమాలితే ఇస్లాం, 546)

శ్రోతలారా!. ఈ దర్శనంలో దైవ ప్రవక్త ముహమ్మద్–ఎ–అరబీ (స) యొక్క తేజోవంతమైన ముఖము వారి (అ) ని ఎంతగా ఆకర్షించి నదనగా వారు (అ) శాశ్వతముగా హుజుర్ గారికి అంకితమైపోయిరి. వారు (అ) తమ ప్రపంచమునే మరచి పోయిరి కాని, ఇంత వైభవోపేతమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెలుగును మరచి పోలేక పోయిరి. వారి (స) స్పర్శలన్నింటిని చివరికి వారి హృదయము, మేధస్సును కూడ వారి ప్రియతమ నాయకుడి ఇష్టాను సారమే మలిచివేసిరి. అంతేగాకా తమ కంటూ ప్రత్యేకతయే లేనట్లుగా మహ ప్రవక్త పట్ల విధేయతను ప్రదర్శించితిరి. తమ ప్రియతమ నాయకుడిని అనుసరించగా కలుగు శు భములను గూర్చి వారు (అ) ఇట్లు తెల్పిరిః–

“ అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం (అ), ఇస్హక్ (అ), ఇస్మాయిల్ (అ), యాఖూబ్ (అ), యూసూఫ్ (అ), మూసా (అ), మరియమ్మ కుమారుడైనా ఏసుక్రీస్తుతో సంభాషించినట్లు, సంబోధించినట్లుగానే మన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారితో కూడ సంభాషించినాడని, సంబోధించినాడని, మరియు వారిపై అత్యంత తేజోవంతమైన, పావనమైన వాణి అవతరించినదని, అదే విధముగా నాకు కూడ ఆ విధమైన సంభాషణ, సంబోధన భాగ్యమును కూడ కల్గింపజేసినారని, కాని నాకు ఈ భాగ్యము కేవలం హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం అనుసరణ వలనే లభించినదని నేను ప్రమాణ పూర్వకముగా తెల్పుచున్నాను. ఒక వేళ నేను హజ్రత్ ముహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లం సమాజమునకు చెందిన వాడిని కానిచో, నా సత్కార్యములన్ని పర్వతములకు సమనాముగా యున్నా కూడా నాకు ఆ సంభాషణ, సంబోధన భాగ్యము లభించి యుండేది కాదు.

(తజల్లియాతే ఇలాహీ, రూహని ఖజాయిన్ సంపుటి 20, పుట 411–412)

మేము సర్వమునంతయు వారి నుండే పొందితిమి. ఇందుకు నీవే సాక్ష్యం దేవుడా!

ఆ సత్యమును ప్రదర్శించినది కేవలం ఈ దర్శన భాగ్యము మాత్రమే.

మరల ఇట్లనిరిః–

“నేను ఏ ఉపాధ్యాయుని నామమును ఎరుగను – ఎందుకనగా నేను కేవలం ముహమ్మద్ ముస్తఫా (స) గారి పాఠశాలలోనే విధ్యను అభ్యసించాను.”

అదే విధముగా తమ ప్రియతమ నాయకుడి వైభవమును కీర్తించుతూ వారు (అ) ఎంతో ఘనముగా ఇట్లు తెల్పిరిః–

నా తల, ముహమ్మద్ (స) గారి కాలి దూళికై అర్పితమైనది.

నా హృదయము ఎల్లప్పుడు ముహమ్మద్ (స)కే అంకితమై యుండును.

ప్రవక్త (స) తల నీలాల సాక్షిగా చెబుతున్నా, నేను ముహమ్మద్ (స) యొక్క తేజోవంతమైన ముఖంపై అర్పితుడనైనాను. ఈ మార్గంలో నన్ను హతమార్చినా, కాల్చి వేసినా కూడ నేను వారి ఆస్థానం నుండి వెనుదిరగను.

మొత్తానికి హజ్రత్ ముహమ్మద్ (స) ప్రేమలో వారు (అ) పూర్తిగా లీనమైయారు. ప్రపంచము నా గూర్చి ఏమి అనుకుంటుంది?. నా గూర్చి ప్రజలుఏ విధముగా సంభాషించు కుంటున్నారనే చింతన కూడ వారికి ఏమాత్రం ఉండేది కాదు. ( 9వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz